క్లుప్తంగా

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

కొణిజర్ల: హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ నాగమణి సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దమునగాలలో హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎయిడ్స్ మహమ్మారి బారిన పడ్డవారు క్రమ పద్ధతిలో మందులు వాడటం వల్ల తమ జీవిత కాలాన్ని పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

అన్నారుగూడెంలో అన్నదానం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మట్టా దయానంద్

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం శిరిడి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మార్నెళ్ల లక్ష్మణ్‌రావు, కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, సామినేని రామప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

కొణిజర్ల: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దమునగాలలో చింతల ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్చిని ఆహార పంటగా గుర్తించి రైతులకు పంట నష్ట పరిహారం అందివ్వాలన్నారు. వారబందీ విధానం లేకుండా సాగర్ జలాలు అందించాలన్నారు. అనంతరం గ్రామశాఖను ఎన్నుగోగా.. అధ్యక్షుడిగా చింతల ఆదినారాయణ, కార్యదర్శిగా కవిడ వెంకటేశ్వర్లు, మరో 9 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లక్ష్మయ్య, భాస్కరరావు, బాబు, శ్రీను, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గాదె సత్యం కన్నుమూత



గాదె సత్యం(ఫైల్)

సత్తుపల్లి: అనారోగ్యానికి గురైన మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గాదె సత్యనారాయణ(79) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశారు. ఆయన మొదటి నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ముఖ్యఅనుచరుడిగా పేరొందారు. ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సత్యం మృతి పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి, టీజీఐడీసీ చైర్మన్ విజయబాబు, మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య, డీసీసీబీ డైరెక్టర్ కృష్ణయ్య తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

అదనపు కలెక్టర్‌కు మాతృ వియోగం

కల్లూరు: కల్లూరు వాసి, నిర్మల్ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్కినేని కిషోర్‌కుమార్ తల్లి శాంతమ్మ శుక్రవారం మృతి చెందింది. పలువురు ప్రముఖులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. శాంతమ్మ కుమారులు రిటైర్డ్ టీచర్ వెంకటరాంప్రసాద్, లక్కినేని కిషోర్, కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదానం చేస్తున్న యువకుడు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్, ఖమ్మం రెడ్‌క్రాస్ సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని కళాశాల చైర్మన్ కంచర్ల సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడగలుగుతామని, తలసేమియాతో బాధపడుతున్నవారికి సహాయం చేయగలుగుతామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, రామకృష్ణారెడ్డి, రామచంద్రరావు, ఖమ్మం ప్రభుత్వాస్పత్రి సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకోగా.. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి విద్యార్థులను అభినందించారు. అనంతరం సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. భారతదేశం గర్వించదగిన శాస్త్రవేత్త సీవీ రామన్ అని, సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేకనం, వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించి.. విజేతలకు బహుమతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



కొణిజర్ల: తనికెళ్ల మహిళా గురుకులంలో సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య



ఎర్రుపాలెం: గురుకుల పాఠశాలలో ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



మధిర: మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ రెడ్డి



వైరా: ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ వాణి, విద్యార్థులు



సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మైనార్టీ కళాశాలలో..



కల్లూరు: బాలాజీ హైస్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శనలు



ముదిగొండ: సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



సత్తుపల్లి కేపీఆర్ స్కూల్‌లో..



కొణిజర్ల: పెద్దగోపతిలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



తల్లాడ: బాలభారతి విద్యాలయంలో..

50మందికి తగ్గకుండా ఉపాధి పనులు

కల్లూరు: ప్రతీ గ్రామంలో రోజుకు 50 మందికి తగ్గకుండా పనులు కల్పించాలని ఉపాధి హామీ పథకం అదనపు పీడీ సీహెచ్.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఫోరం నిర్వహించగాఎంపీడీఓ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2023 ఏప్రిల్ 1నుంచి 2024 మార్చి 31వరకు గ్రామాల వారీగా చేపట్టిన పనులు, హాజరు, నిధులపై నివేదికలను పరిశీలించారు. కాగా, మస్టర్ల కొట్టివేతలు, రికార్డులు సరిగ్గా లేకపోవడంతో రూ.23 వేల జరిమానా విధించడంతో పాటు రూ.64,882 రికవరీకి ఆదేశించారు. కాగా, వేసవిలో అడిగిన వారందరికీ పని కల్పించాలని ఉద్యోగులకు సూచించారు. ఈసమావేశంలో వివిధ విభాగాల ఉద్యోగులు సక్రియా, రమేష్‌బాబు, పవన్, శశిధర్‌శాస్త్రి, వెంకటపతిరాజు, హేమమాలిని, పుల్లారావు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ

కారేపల్లి: కారేపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం.. ప్రముఖ పురోహితులు దాసోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సదర్భంగా ఆలయప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో వేదపండితులు హోమ క్రతువు నిర్వహించగా.. పలువురు దంపతులు కూర్చొని పూజలు చేశారు. మార్చి 2న శ్రీపోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం ఉంటుందని, అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



యాగశాలలో హోమ క్రతువు నిర్వహిస్తున్న దృశ్యం

ఉద్యోగులకు పదవీ విరమణ సహజం



చంద్రమౌళి దంపతులను సన్మానిస్తున్న జెడ్పీ సీఈఓ దీక్షా రైనా

తల్లాడ: వృత్తిలో ఉన్నంత వరకు మనం చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ సీఈఓలు దీక్షా రైనా, బి.నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం తల్లాడ జీపీ కార్యాలయంలో ఎంపీడీఓ చంద్రమౌళి పదవీవిరమణ సన్మాన సభలను నిర్వహించగా.. వారు పాల్గొని మాట్లాడారు. చంద్రమౌళి 30ఏళ్లుగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దంపతులను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ సన్యాసయ్య, డీఎల్‌పీఓ రాంబాబు, ఎంఈఓ దామోదరప్రసాద్, ఎంపీఓ సురేష్‌బాబు, ఏపీఓ కోటయ్య, వివిధ మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, గ్రామ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ముదిగొండ: మండలంలోని మేడేపల్లి, వనంవారికిష్టాపురం, గ్రామాల్లో మాజీ జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు శుక్రవారం పర్యటించారు. మేడేపల్లిలో ఇటీవల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి మరణించడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి వేసి నివాళులు అర్పించారు. వనంవారికిష్టాపురంలో పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులకు రూ.2లక్షల బీమా చెక్కు అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు వెంకటప్రసాదరావు, వెంకన్న, లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, సీతారామయ్య, వెంకట్రావు, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



మీనవోలులో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ అధికారులు

ఎర్రుపాలెం: మండలంలో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని, అందులో భాగంగా 25కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని ఏడీఈ అనురాధ, ఏఈ అనూష తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెంలోని ఎస్సీ కాలనీలో ఒకటి, మీనవోలు సెంటర్లో మరొకటి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ నారాయణరెడ్డి, ఏఎల్‌ఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం.. తల్లీబిడ్డల క్షేమం



పుట్టిన బిడ్డ

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం గ్రామానికి చెందిన కాంపల్లి రేణుక ప్రసవ నొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బోనకల్ 108 సిబ్బంది కోట భాను సహాస్, మిడిదిడ్డి మిథున్ చక్రవర్తి రెబ్బవరం చేరుకొని ప్రసవ వేదనతో ఉన్న గర్భిణీని అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించే సమయంలో.. వైరా వద్దకు చేరుకునే సరికి నొప్పులు అధికమవ్వడంతో సిబ్బంది అంబులెన్స్‌లోనే ప్రసవం చేసి వైరాలోని ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. గర్భిణీ మహిళ రేణుకకు ఆడశిశువు జన్మించగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

సత్తుపల్లిరూరల్: క్రీడలతోనే మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరి శేషారత్నకుమారి అన్నారు. గంగారంలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు నిర్వహించే క్రీడా పోటీలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్, ఖోఖో, బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, పీడీ దేశిరెడ్డి రఘుపతిరెడ్డి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నగర్ మసీద్ సదర్‌గా రెహమాన్



రెహమాన్

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ మసీద్ ఏకొసర్ సదర్‌గా ఎండీ ముజిబర్ రెహమాన్ (డాక్టర్ ముజ్జు) ఎన్నికయ్యారు. శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నాయబ్ సదర్‌గా ఎస్‌కే.అంజద్ పాషా, సెక్రటరీగా ఎస్‌డీ ఫాయాజ్, జాయింట్ సెక్రటరీగా ఎస్‌కే యాసీన్, కోశాధికారిగా ఎస్‌కే ఈసుబ్, ఉప కోశాధికారిగా ఎస్‌కే నజీమ్‌లను ఎన్నుకున్నారు.

అలరించిన సాంఘిక నాటకం

మధిర: మధిర మత్యుంజయ స్వామి ఆలయం వద్ద జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి మాటూరు పేట శ్రీ సీతారామాంజనేయ కళా పరిషత్ అధ్యక్షుడు గడ్డం సుబ్బారావు ఆధ్వర్యంలో గయోపాఖ్యానం నాటకం నుంచి వారసీను ఘట్టం, శ్రీకృష్ణరాయబారం నాటకం నుంచి పడక శీను ఘట్టం ప్రదర్శించారు. అదే విధంగా ఆలయంలో కొనసాగుతున్న వైద్య శిబిరంలో వైద్యాధికారి పృథ్వీరాజ్ పాల్గొని మాట్లాడారు. భక్తులకు ఆరోగ్యపరంగా ఇబ్బంది అయితే వైద్యశిబిరాన్ని సంప్రదించి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులు శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో తమ సలహాలు, సూచనలు అందించాలని డీఎం రాజ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఇందుకోసం 9959225962 నంబర్‌కి ఫోన్ చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొణిజర్ల: కొణిజర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ కాశిమళ్ల రాజారత్నం తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

ఇందిరా డెయిరీతో ఆర్థికాభివృద్ధి



మాట్లాడుతున్న డాక్టర్ హేమకుమారి

మధిర: మధిర ప్రాంతంలో ఇందిరా డెయిరీ ఏర్పాటుతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని పశు వైద్యాధికారిణి హేమ కుమారి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి ఉత్పత్తులను పెంచే లక్ష్యంతో తొర్లపాడు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాల ఉత్పత్తి పెంపుదల పోటీల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాడి రైతులకు తగిన సూచనలు, సలహాలు అందించారు. మధిర నియోజకవర్గంలో ఇందిరా డెయిరీ ద్వారా పాడి రైతుల ఆదాయ పెంపు లక్ష్యంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, గోపాలమిత్ర వెంకటకృష్ణ, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు



సత్తుపల్లిలో టైలర్ల ర్యాలీ



కల్లూరులో ర్యాలీ తీస్తున్న టైలర్లు

సత్తుపల్లి: టైలర్స్‌డే వేడుకలను సత్తుపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక క్యాంప్ కార్యాలయంలో టైలర్స్ అసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యాన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కేక్‌కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాడి రాము, కె.శ్రీనివాసరావు, వైఎస్ రావు, సుబ్బారావు, ఉపేంద్రాచారి, సుభాని, సత్యనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళా టైలర్ల యూనియన్ ర్యాలీ..

సత్తుపల్లి మహిళా టైలర్ల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి కేక్‌కట్ చేసి టైలర్స్‌కు సంక్షేమ పథకాలు అందించాలని వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మహిళా టైలర్ల యూనియన్ బాధ్యులు యిమామ్, మైమూద్, మున్నీ, శారద, ఎండి యాసిర్, డీఎస్ చారి, ప్రభాకర్ పాల్గొన్నారు.

కల్లూరు: కల్లూరు పట్టణంలో టైలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ముందుగా కుట్టు మిషన్‌ను కనుగొన్న విలియమ్స్ హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో టైలర్ల అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు రామవరపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి షఫి, గౌరవ అధ్యక్షులు బైర్ల కాంతారావు, శ్రీనివాసరావు, నరసింహారావు, షాహీద్, షరీఫ్, గౌరవ సలహదారుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి: మండలంలోని వీయంబంజర్ రింగ్ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో టైలర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ సంఘం అధ్యక్షుడు ఎస్‌కె బాషా మాట్లాడారు. చేనేత కార్మికుల మాదిరిగానే 50 సంవత్సరాలు దాటిన టైలర్లకు పింఛన్ మంజూరీ చేయాలన్నారు. కార్యక్రమంలో టైలర్ల సంఘం నాయకులు ఎస్‌కె అబ్దుల్, మిట్టపల్లి నాగమణి, బాజీ, నాగేశ్వరరావు, జానీ, గౌస్, సుబ్బారావు, వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, సీఐటీయూ నాయకులు తాండ్ర రాజేశ్వరరావు, గాయం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న భాగం హేమంతరావు

చింతకాని: గ్రామీణ క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని నేరడ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం రాత్రి బహుమతులను అందించి మాట్లాడారు. 44ఏళ్లుగా నేతాజీ యువజన సంఘ సభ్యులు క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

కబడ్డీ విజేత ‘నేతాజీ యూత్’ జట్టు..

రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీల్లో నేరడ గ్రామానికి చెందిన నేతాజీ యూత్ జట్టు విజేతగా నిలిచింది. పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన నేతాజీ యూత్ జట్టుకు రూ.50 వేలు, ద్వితీయ స్థానంలో గెలుపొందిన కొత్తగూడెం జట్టుకు రూ.40 వేలు, తృతీయ స్థానంలో గెలుపొందిన ఖమ్మం జట్టుకు రూ.30 వేలు, నాల్గో స్థానంలో గెలుపొందిన గుంటూరు జట్టుకు రూ.20 వేలు, ఐదో స్థానంలో నిలిచిన రంగారెడ్డి జట్టుకు రూ.15 వేలు, ఆరో స్థానంలో నిలిచిన కృష్ణా క్లబ్ విజయవాడ జట్టుకు రూ.10 వేలు, ఏడో స్థానంలో నిలిచిన బయ్యారం జట్టుకు రూ.8 వేలు, ఎనిమిదో స్థానంలో నిలిచిన బీకే రెడ్డి చిలుకూరు జట్టుకు రూ.7 వేలు, తొమ్మిదో స్థానంలో నిలిచిన వరంగల్ జట్టుకు రూ.6 వేల నగదు బహుమతితో పాటు మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై నాగుల్‌మీరా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, గోవిందరావు, రవీంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్, నాగేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి మల్లికార్జున్‌రావు, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దూసరి నేతాజీ, ప్రధాన కార్యదర్శి గోపాలరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వితరణలు వెల్లువ..

శ్రీవీరబ్రహ్మేంద్రస్వామికి వెండి యజ్ఞోపవీతం..



వెండి యజ్ఞోపవీతం అందిస్తున్న రామకృష్ణ, రాజేశ్వరి దంపతులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని విరాట్‌నగర్‌లోగల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గల మూలవిరాట్ విగ్రహానికి సత్తుపల్లికి చెందిన మొగుధుంపురం రామకృష్ణ, రాజేశ్వరి దంపతులు రూ.22 వేలు విలువైన వెండి యజ్ఞోపవీతంను శుక్రవారం విరాళంగా అందించారు. కార్యక్రమంలో అప్పలాచారి, ఏడుకొండలు, మోహనాచారి పాల్గొన్నారు.

విద్యార్థులకు రూ.5 వేల విలువైన చార్ట్‌లు..



చార్టులతో విద్యార్థులు

కల్లూరు: కల్లూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ ఉబ్బన నాగరాజు శుక్రవారం స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులకు రూ.5వేల విలువైన 70 చార్టులు అందించారు. వీటిలో తెలుగు, ఇంగ్లీష్, గణితం, సోషల్, సైన్స్, జనరల్ నాలెడ్జ్, ఇండియా, తెలంగాణ మ్యాప్ చార్ట్‌లు ఉన్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఉబ్బన నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వాసిరెడ్డి నాగపద్మ, ఉపాధ్యాయులు వరకా రామారావు, రమాదేవి, సీహెచ్ అనిత, మామిడాల వెంకటేశ్వరరావు, ఫణి శంకర్‌రెడ్డి, వేణి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు..

కొణిజర్ల: కొణిజర్లలోని పలు నిరుపేద కుటుంబాలకు సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వారు రూ.20 వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందజేశారు. సేవా సమితి ఉపాధ్యక్షుడు ఏనుగు శివ రాఘవ జన్మదినాన్ని పురస్కరించుకుని నిత్యావసరాలను కొణిజర్ల జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శాంతకుమారి, మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావుల చేతుల మీదుగా నిరుపేదలకు అందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి షేక్ సుభాని, అధ్యక్షుడు మాలతీ దాస్, ప్రతినిధులు ఎంపీ దాస్, కిరణ్‌బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి..



సరుకులు అందిస్తున్న సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి సభ్యులు

తల్లాడ: తల్లాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న 50మంది విద్యార్థులకు పరీక్ష రాసేందుకు ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు తదితర సామగ్రిని శుక్రవారం వితరణగా అందజేశారు. సూర్యాపేట జిల్లాకు చెందిన లయన్స్‌క్లబ్ ఆర్సీ గుడిపూరి వెంకటేశ్వరరావు, డీసీ పటేల్ నరసింహారెడ్డి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు, కోశాధికారి శీలం వెంకట్‌రెడ్డి, పసుపులేటి నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు..

సత్తుపల్లి: యువసేవా సమితి ఆధ్వర్యాన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు శుక్రవారం మట్టా దయానంద్ చేతుల మీదుగా పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. యువసేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సమితి నిర్వాహకులు జొన్నలగడ్డ రాజు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల కృష్ణయ్య, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, నారాయణవరపు శ్రీనివాస్, అభిలాష్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.